### అతిథి ఉపాధ్యాయ పోస్టులకు..
## దరఖాస్తుల ఆహ్వానం

ఎర్రగడ్డ, జూన్ 2: బోరబండ తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాల(బాలురు, బాలికల)లో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమణమ్మ పేర్కొన్నారు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లిష్, సాంఘిక శాస్త్రం, మ్యాథ్స్, బాటనీ, జంతు శాస్త్రం, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్(జేఎల్) పోస్టులతో పాటు పీఈటీ, స్కేవెంజర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. పీజీ, బీఎడ్ తో పాటు ఇతర కో కర్యుక్యులర్ యాక్టివిటీస్ అర్హతలున్న అభ్యర్థులు అతిథి ఉపాధ్యాయ పోస్టులకు ఈ నెల 10 లోపు పాఠశాల కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని రమణమ్మ పేర్కొన్నారు. వివరాలకు 73309 08473, 9618249353 సంప్రదించాలని కోరారు.

### మాన్‌సూన్ బృందాలు
## అప్రమత్తంగా ఉండాలి
### -కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్



జూబ్లీహిల్స్‌లో జీహెచ్‌ఎంసీ మాన్సూన్ బృందాల వాహనాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

బంజారాహిల్స్,జూన్ 2: వర్షాకాలంలో తక్షణ మరమ్మతులతో పాటు వరదనీటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు జీహెచ్‌ఎంసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ సూచించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మాన్సూన్ బృందాల వాహనాలను కార్పొరేటర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ హరేరామ్, ఏఈ వెంకటేష్ పాల్గొన్నారు.

## కాలుష్య రహితం కోసం కృషి
### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



కాలుష్య రహిత కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, జూన్ 2 : కాలుష్య రహిత శంషాబాద్ కోసం ప్రజలందరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం శంషాబాద్ పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు అధ్యక్షతన మహిళా మండలి భవనంలో కాలుష్యంపై వందరోజుల ప్రణాళికను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్యరహిత శంషాబాద్ కోసం ప్రజలందరూ అధికారులకు సహకరించాలని సూచించారు. కమిషనర్ సుమన్ రావు మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరు చేయడంతో పాటు మొక్కలను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్, మాజీ కౌన్సిలర్లు ఆయిల్‌కుమార్, సంజేయ్‌యాదవ్,నాయకులు దయానంద్, మురళీయాదవ్, మైలారం సులోచన, ప్రభాకర్, మహిళలు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికుల
## సేవలు మరువ లేనివి



పారిశుద్ధ్య కార్మికురాలిని సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ: పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు.సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా మెరుగైన సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యాక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి వారిని సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు.అనంతరం మహిళా సంఘాల సభ్యులతో కలిసి తడి, పొడి చెత్తపై అవగాహన ర్యాలీని నిర్వహించారు.

### ప్రభుత్వ బడుల్లో ..
## పిల్లలు చేరేలా కృషి చేయండి

సిటీ బ్యూరో, జూన్ 2 (నమస్తే తెలంగాణ): అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సుల్తాన్ బజార్, ఉస్మాన్‌గంజ్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సుల్తాన్ బజార్‌లో నూతనంగా నిర్మించిన పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించామని, బస్తీల్లోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించి.. వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. బాగా పనిచేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను గుర్తించి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. సుల్తాన్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న భవనం పనులకు నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉద్యమ ఊపిరి, అభివృద్ధి ప్రధాత కేసీఆర్

- ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కార్
- రాష్ట్ర అవతరణ వేడుకలలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



శంషాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మోహన్‌రావు, తదితరులు

శంషాబాద్ రూరల్, జూన్ 2 : ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ రేవంత్ సర్కార్ ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం శంషాబాద్ పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి పూర్తిగా ఏమార్చారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని నమ్మబలికి ఒక్కహామీని అమలు చేయకుండా ప్రజలను ఆగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వెంకటరమణా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్‌రావు, డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీష్,మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గౌస్‌పాషా,డి శ్రీనివాస్, చిన్నగండు రాజేందర్, వంగేటి లక్ష్మారెడ్డి,గుంటి చరణ్, హన్మంతు, రాజశేఖర్‌గౌడ్, రాచమల్ల రమేష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### వాడవాడలో ఆవిర్భావ వేడుకలు

మణికొండ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలలో అధికారులు, వివిధ పార్టీల నాయకులు ఉత్సవాలను జరుపుకున్నారు.

- మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ్ల చేతుల మీదుగా మర్రిచెట్టు కూడలి వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ తల్లికి నివాళులర్పించారు.
- మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి ఆవిర్భావ సంబరాలు జరుపుకున్నారు.
- నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.
- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కే విష్ణువర్ధన్ రెడ్డి నర్సింగ్ మున్సిపాలిటీ మంచి రేవులలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులర్పించారు.
- నార్సింగి పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఏసీపీ రమణ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు జాతీయ పథకం ఎగరవేశారు.

ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మహిళా విభాగం విఆర్ఎస్ అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్ట మీద నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణరావు, ధనరాజ్, మాల్యాద్రి నాయుడు, శ్రీకాంత్, రాఘవరెడ్డి, ఆరిఫ్, సుమలిని, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### అమరుల ఆశయాలు సాదిద్దాం

హిమాయత్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం హిమాయత్ నగర్‌లోని వై జంక్షన్‌లో మాజీ కార్పొరేటర్ జె. హేమలతయాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు జె.బాబు యాదవ్, కమల్, బాబు, ఇక్బాల్ అత్తాస్ తదితరులు పాల్గొన్నారు.

### పోరాటంతో తెలంగాణ సాధించిన ధీరుడు కేసీఆర్

ఎర్రగడ్డ: బోరబండ డివిజన్ మధురా నగర్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బస్తీ అధ్యక్షుడు ఎం.ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబురాల్లో మైనార్టీలు సహా పలువురు పాల్గొని కేసీఆర్‌ను కీర్తించారు.కార్యక్రమంలో ఆనంద్‌కుమార్, నరసింహ గౌడ్, ఫక్రుద్దీన్, యూనుస్, ముజఫర్, హాజీ, నసీరుద్దీన్, నర్సింహ, యూసుఫ్, తిరుపతయ్య, భిక్షపతి, ప్రతాప్, షబ్బీర్, జమీల్, సందీప్, రాఫీక్ తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ డివిజన్‌లో..

బండ్లగూడ: రాజేంద్రనగర్ డివిజన్‌లో పరిధిలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి జెండాను ఆవిష్కరించారు.బండ్లగూడలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కమిషనర్ శరత్‌చంద్రతో కలిసి జెండాను ఆవిష్కరించారు. పీరంచెరువు గ్రామంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు , రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ జెండాలను ఎగురవేశారు.

### ఖైరతాబాద్ నియోజకవర్గంలో..

బంజారాహిల్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.

- బంజారాహిల్స్‌లోని షేక్‌పేట మండల కార్యాలయంలో తహసీల్దార్ అనితారెడ్డి జెండా ఎగురవేశారు.
- బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ సామల వెంకట్‌రెడ్డి, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సంతోషం జాతీయ జెండా ఎగురవేశారు.
- బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఖైరతాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్‌తో పాటు పలు డివిజన్ల సీనియర్ బీఆర్ఎస్ నేతలు మహేష్ యాదవ్, షేక్ అహ్మద్, రాజు జేజోల, రావుల విజయ్‌కుమార్, బందెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మణికొండ మున్సిపాలిటీ మర్రిచెట్టు వద్ద జాతీయ జెండా ఎగురవేసి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

### మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో..

మైలార్‌దేవ్‌పల్లి: తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి భారతదేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. డివిజన్ పరిధిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అక్కెం రఘుయాదవ్, నోముల రాముయాదవ్, డి.రమేష్‌ముదిరాజ్, నోముల రాము యాదవ్, డి.రమేష్‌ముదిరాజ్, సోమ శ్రీనివాస్, భూదేవి, సరిత, మహేష్, అరుణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అత్తాపూర్‌లో...

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణను సాధించుకున్నారని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పారెడ్డి ముఖేష్, పుప్పాల లక్ష్మణ్‌లు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అత్తాపూర్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాశం నరేందర్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, బంగి శ్రీను, మురళీ, గురుమిత్‌సింగ్, సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శంషాబాద్ పరిధిలో..

శంషాబాద్ రూరల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ అధ్యక్షుడు మోహన్‌రావు ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ,మున్సిపల్ కార్యాలయాల ఎదుట రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



బండ్లగూడలో ..బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు

### కేసీఆర్ ఉద్యమాలతోనే ..

వెంగళరావునగర్ : కేసీఆర్ చేపట్టిన ప్రజా ఉద్యమాలతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని బీఆర్ఎస్ షేక్ పేట్ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ప్రజలందర్నీ ఏకతాటిపైకి తెచ్చారని..ప్రజా ఉద్యమంతో తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందని పేర్కొన్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో

వ్యవసాయ యూనివర్సిటీ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగాయి. పరిపాలన భవనం ఆవరణలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య నివాళులర్పించారు.

- పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయంలో బీసీ జ్ఞాన ప్రకాశ్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు.
- కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలోని అసోసియేట్ డీన్ ప్రశాంత్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. క్రమంలో డాక్టర్ కళాదర్ బాబు, అశ్విని కుమార్, నాగ హర్షిత, శ్రీనివాస్, శ్రీరాములు, నిరోష తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావంతో 60 ఏండ్ల కల సాకారం

వెంగళరావునగర్ : తెలంగాణ ఆవిర్భావంతో 60 ఏండ్ల కల సాకారమైందని వినియోగదారుల ఫోరమ్ జాతీయ కార్యదర్శి పి.వి. రవిశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.రంగారావు రిటైర్డ్ సూపరింటెండెంట్ ( జైల్స్), ఎస్. వెంకటేశ్వర్లు చీఫ్ కమర్షియల్ మేనేజర్(ఆర్.టి.సి) ,ఎస్.రామ మూర్తి రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ (ఆర్.అండ్ బి) సారంగారావు రిటైర్డ్ సూపరింటెండెంట్ ( ఎ.జి.ఆఫీస్), ప్రొఫెసర్ టి.వి రెడ్డి, హైకోర్టు న్యాయవాది లక్ష్మీకాంత్ రావు పాల్గొన్నారు.

### నిమ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన డైరెక్టర్

ఖైరతాబాద్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిమ్స్ దవాఖానలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప జాతీయ జెండా ఆవిష్కరించి, మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్, అడిషనల్ సూపరిండెండెంట్ డాక్టర్ కేవీ కృష్ణా రెడ్డి, డాక్టర్ లక్ష్మీభాస్కర్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ పరం జ్యోతి , డాక్టర్ రేణు పూజిత, నిమ్స్ మాస్టర్స్ ఇన్ హాస్పిటల్ మేనేజ్మెంట్ కోర్స్ అకాడమిక్ ఇన్ చార్జ్ డాక్టర్ మార్తా రమేష్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్య గౌడ్, రాంబాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో జై తెలంగాణ నినాదాలు చేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తదితరులు




రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### సోమాజిగూడ డివిజన్‌లో..

ఖైరతాబాద్, : తెలంగాణ ఆవిర్భావ వేడుకలను డివిజన్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ సోమాజిగూడ చౌరస్తా, కపాడియా లేన్ రోడ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ కే. ప్రసన్న రామ్మూర్తి, మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణమ్మ, సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎస్.కె అహమ్మద్, రోహిత్, లక్ష్మణ్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో..

హిమాయత్‌నగర్: నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరి గాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సత్యనారా యణ రెడ్డి, అధ్యాపకులు రాపోలు శ్రీని వాస్,డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రాజశేఖర్, భిక్షపతి, గడ్డంఆదాము, రవికుమార్, గోవింద్, దేశ్ ముఖ్, సునీత, రామలక్ష్మి, సీవీఎల్, నారాయణ, గిరిధర్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

### తెలంగాణ జాతిపిత కేసీఆర్

వెంగళరావునగర్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ అన్నారు. జవహర్‌నగర్ సాయిబాబా మందిరం కూడలి వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.



ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి



హిమాయత్‌నగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న హేమలత బాబుయాదవ్



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మహేష్ యాదవ్



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో డాక్టర్ బీరప్ప, డాక్టర్ నిమ్మ సత నారాయణ తదితరులు



జెండా ఎగరవేసిన అనంతరం వీసీ జానయ్యతో కలిసి గ్రూప్ ఫొటో దిగిన ఉద్యాన కళాశాల ప్రొఫెసర్లు




యూసుఫ్ గూడా శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో



షేక్‌పేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్



ఎర్రగడ్డ: బోరబండలో ..



రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న డిప్యూటీ కమిషనర్ రవికుమార్




బండ్లగూడలో జెండాను అవిష్కరిస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు



బండ్లగూడలో కమిషనర్ శరత్‌చంద్రతో కలిసి జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ జెండావిష్కరిస్తున్న అధ్యక్షుడు మోహన్‌రావు, తదితరులు



అత్తాపూర్‌లో .. అప్పారెడ్డి ముఖేష్, పుప్పాల లక్ష్మణ్ తదితరులు





మైలార్‌దేవ్‌పల్లిలో నిర్వహించిన తెలంగాణ అవతరణ దినోత్సవంలో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ తదితరులు





ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో..



### బీఆర్ఎస్ యువ నేత సర్దార్ చిత్ర పటానికి నివాళి

బోరబండ డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ సర్దార్ మృతికి చిహ్నంగా సోమవారం సంతాప సభను నిర్వహించారు. మధురా నగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సర్దార్ చిత్ర పటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సర్దార్ బలవన్మరణానికి కారకులైన వాళ్లకు కఠిన శిక్ష పడాలని పలువురు పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు ఆనంద్ కుమార్, యూసుఫ్, తిరుపతయ్య, జోసెఫ్ పాల్గొన్నారు.

– ఎర్రగడ్డ, జూన్ 2:



సర్దార్ కుటుంబానికి బీఆర్ఎస్ బాసట

బీఆర్ఎస్ బోరబండ డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్దార్‌కు షేక్‌పేట్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకుడు సర్దార్ సంస్మరణ దినోత్సవాన్ని సెవెన్ టోంబ్స్ రోడ్డు వద్ద నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు.

## సర్దార్ కుటుంబ సభ్యులకు పరామర్శ

ఎర్రగడ్డ, జూన్ 2: బోరబండకు చెందిన సర్దార్ బలవన్మరణానికి కారకుడైన కార్పొరేటర్ ఫసియుద్దీన్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత అజారుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సర్దార్ ఇంటికెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అనంతరం అజారుద్దీన్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సర్దార్ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.